నేడు పల్లె ప్రగతి దినోత్సవం

- గ్రామ పంచాయతీ కార్యాలయాల ముస్తాబు
-జిల్లా వ్యాప్తంగా జాతీయ పతాకాల ఆవిష్కరణ జరగాలి
-పండుగ వాతావరణంలో ఉత్సవాలు జరపాలి
: జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్

మేడ్చల్ జిల్లాలోని గ్రామపంచాయతీలను పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగ ముస్తాబు చేసిన దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 14, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగ నిర్వహించటానికి గ్రామపంచాయతీ కార్యాలయాలను ముస్తాబు చేశారు. జిల్లా వ్యాప్తంగ ఉన్న 61 గ్రామపంచాయతీల ముందు జాతీయ పతాకాలను ఆవిష్కరించాలని జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. పల్లె ప్రగతి దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించటానికి పచ్చటి తోరణాలతో గ్రామపంచాయతీలను, నర్సరీలను, జిపి ట్రాక్టర్స్‌ను, డంపింగ్‌యార్డులు, వైకుంఠదామాలు వాటి ప్రాంగణాలను పచ్చటి తోరణాలతో గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ముస్తాబు చేశారు. జిల్లాలో పల్లె ప్రగతి దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొంటూ పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగ అన్ని గ్రామాల్లో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతి రోజు ఓ కార్యక్రమాన్ని అద్భుతంగ నిర్వహిస్తున్నామన్నారు. 15న గురువారం పల్లె ప్రగతి దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగ నిర్వహించాల్సిన బాధ్యత గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారుల,సిబ్బంది ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. దీనికి సంబంధించి జిల్లా వ్యాప్తంగ గ్రామాల్లో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించటానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అమోయ్‌కుమార్ డిపిఓ రమణమూర్తికి పలు సూచనలు చేశారు. రాష్ట్ర అవతరణ జరిగి పదేళ్లలోకి అడుగు పెడుతున్నందున ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. పల్లె ప్రగతి ద్వారా జిల్లాలోని గ్రామాలకు, తండాలకు వచ్చిన నిధుల వివరాలను తెలియజేయాలని, అందులో ప్రభుత్వం ద్వారా చేపట్టిన సంక్షేమ పథకాలను తెలియజేయాలన్నారు. గ్రామ ప్రజలకు జరిగిన లబ్దిని, గ్రామంలో నిర్మించిన మౌళిక వసతుల వివరాలను సమావేశం నిర్వహించి ప్రకటించాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణ రాక ముందు, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధిని తెలియజేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్యం, పచ్చదనం, పంచాయతీలకు ట్రాక్టర్లను అందించటం, పక్కా భవనాల నిర్మాణం, అంగన్‌వాడి కేంద్రాల నిర్వాహణ, క్రీడాప్రాంగణాలు, హరితహారం ద్వారా మొక్కల పెంపకం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, డంపింగ్‌యార్డులు వంటి వాటిని ఫోటోలతో సహా చూపించాలన్నారు. సాధించిన అవార్డులను కూడ ప్రజలకు వివరించాలన్నారు. ఉత్తమ మండలాలు, ఉత్తమ సర్పంచులకు, ఎంపిపిలకు సన్మానాలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డిపిఓతో పాటు మండలాల ఎంపిడిఓలు, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ నిబంధనలు సూచనల ప్రకారం ఘనంగ నిర్వహించటానికి ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు.

నేడు నక్కలపల్లి తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

యాచారం, జూన్ 14 ప్రభాతవార్త : మండల పరిధిలోని తక్కలపల్లి తండా గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి నేడు శంఖుస్థాపన చేయనున్నట్లు సర్పంచ్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రూ. 20 లక్షల నిధులతో గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఎంపిపి కొప్పు సుకన్య భాష, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మయాదయ్య, ఎంపిటిసి, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో శంఖుస్థాపన చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామం నూతన గ్రామపంచాయితీగా ఏర్పడి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఐదవ సంవత్సరం ప్రారంభం కావడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. సకాలంలో భవన నిర్మాణం పూర్తి చేసేందుకు అధికారుల సహకారం అవసరమని ఈ సందర్భంగా కోరారు.

16న గురుకులాల్లో వాక్ ఇన్ ఇంటర్వ్యూలు

మొయినాబాద్, జూన్ 14 ప్రభాతవార్త: గురుకులాల్లో నీట్, ఐఐటి విభాగాల్లో శిక్షణ ఇవ్వడానికి ఈ నెల 16న అధ్యాపకుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సమన్వయాధికారి డా.శారదా వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలోని గౌలిదొడ్డి (బాలురు), గౌలిదొడ్డి (బాలికలు), చిల్కూరు (బాలురు), నార్సింగ్ (బాలికలు), షేక్‌పేట (బాలురు) జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ బోధనతో పాటుగా ఎంపిసి విద్యార్థులకు ఐఐటికి, బైపిసి వారికి నీట్ పరీక్షకు ఇస్తున్న ప్రత్యేక శిక్షణకు నిష్ణాతులై పది సంవత్సరాల బోధన అనుభవం కలిగిన వారు నేరుగా వాక్ ఇన్ ఇంటర్వ్యూకి హాజరు కావాలని ఆమె తెలిపారు. బోధనానుభవంతో పాటు జెఈఈ అడ్వాన్స్, నీట్ పరీక్షా పత్రం తయారు చేయగలిగిన అనుభవం కూడా ఉండాలని పేర్కొన్నారు. ఎంపికైన వారు కనీసం రెండు సంవత్సరాలు బోధించడానికి ఒప్పంద పత్రం రాసి ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. తమ తమ సర్టిఫికెట్లతో ఈ నెల 16న గౌలిదొడ్డిలోని బాలికల జూనియర్ కళాశాలలో వాక్ ఇన్ ఇంటర్వ్యూకి హాజరు కావాలని ఆమె ఆ ప్రకటనలో సూచించారు.

అడ్డదిడ్డంగా రోడ్డు విస్తరణ

జాతీయ రహదారి పనులలో డొల్లతనం ☛ 50 అడుగులకు విస్తరించని వైనం ☛ కాంట్రాక్టర్ల తీరుపై విమర్శల వెల్లువ

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జాతీయ రహదారి విస్తరణ పనుల్లో రాజకీయ రాబంధులు వాలిపోయాయి. నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి అడ్డగోలుగా పనులు చేపట్టాయి. పలుచోట్ల అందినంత దండుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. మహబూబ్‌నగర్ నుంచి చించోలి వరకు జాతీయ రహదారి పనుల్లో తాండూరు వద్ద అక్రమాలు జరిగినట్లు సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నా అధికారగణంలో చలనం కనిపించడం లేదు. తాండూరు మున్సిపల్ పరిధిలో రోడ్డు విస్తరణ పనులు అడ్డదిడ్డంగా చేపట్టారని తెలిసిపోతున్నది. నిబంధనల ప్రకారం రోడ్డు సెంటర్ పాయింట్ నుంచి ఇరువైపులా 50 అడుగుల మేరకు 100 ఫీట్ల విస్తరణ చేపట్టాల్సి ఉంది. కానీ పలుచోట్ల కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించి నిబంధనలు పాటించడం లేదని తెలుస్తున్నది. కొన్ని దుకాణాలను సంపూర్ణంగా తొలగించి మరికొన్ని చోట్ల యథావిధిగా వదిలిపెట్టి పనులు చేపట్టారు. ఈ వ్యవహారంపై పట్టణ ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీల నేతలు కూడా ఈ వ్యవహారంపై పట్టీపట్టనట్లు వ్యవహరించడం అనుమానాలకు దారి తీస్తోంది. రూ. 22 కోట్ల వ్యయం చేసి తాండూరు, కొడంగల్ పట్టణాల్లో బైపాస్ పనులు చేపడుతూ అంతర్గత రోడ్డు విస్తరణ చేపట్టాలని మంజూరు చేశారు. కొడంగల్‌లో రైల్వే ఫ్లైఓవర్ పనులు లేనందున ముందుగా తాండూరులో పనులు ప్రారంభించారు. సేయింట్ మార్క్స్ స్కూలు నుంచి బస్‌స్టేషన్ వరకు సుమారు 2 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులు ఆరు మాసాలుగా చేపడుతున్నారు. ఆరంభంలో అధికారులు జోరు చూపించినా క్రమంగా దానిపై పట్టనట్లు వ్యవహరించడంతో ఇప్పటికీ పనులు పూర్తి చేయలేకపోయారు. అయితే, రోడ్డు సెంటర్ పాయింట్ నుంచి కచ్చితంగా 50 అడుగులు విస్తరణ చేపట్టాలని నేషనల్ హైవే అథారిటీ నుంచి ఆదేశాలు జారీ చేశారు. కానీ ఈ పనుల్లో మితిమీరి జోక్యం చేసుకున్న స్థానిక నాయకుడొకరు కాంట్రాక్టర్ అవతారం ఎత్తి కొన్ని చోట్ల 47, 48 అడుగులకే పరిమితం చేశారు. దాంతో బడా బాబుల దుకాణాలు, భవనాలకు పెద్దగా నష్టం వాటిల్లకుండా వ్యవహారం నడిపించారు. బలహీనుల వద్ద మాత్రం పెద్ద ఎత్తున ఒత్తిడి తెచ్చి నిర్మాణాలను కూల్చి వేసి డ్రైన్ నిర్మించారు. జాతీయ రహదారుల పనుల్లో ఎక్కడా లేని విధంగా తాండూరులో పారదర్శకత పాటించలేదని తెలిసిపోతుంది. డ్రైన్లు మలుపులు తిరుగుతూ నిర్మించారు. తమకు అనుకూలంగా ఉన్న చోట్ల 48 అడుగులు, ప్రతికూలంగా ఉన్నచోట్ల 50 అడుగులు విస్తరించారు. పోలీస్‌స్టేషన్ కూడలి వద్ద ట్రాఫిక్ ఐలాండ్ మరీ ఇరుకుగా మారింది. అక్కడ 100 అడుగుల మేరకు విస్తరిస్తేనే ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు వీలుపుతుంది. కానీ అనుకున్న విధంగా విస్తరణ చేపట్టనందున ఇరుకుగా మారింది. తాండూరుకు మంచి రోజులు వస్తాయని భావించిన ప్రజలు ప్రస్తుతం అసహ్యాం చుకుంటున్నారు. ఇంకఆ 25 శాతం డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టనందున మురుగునీరు హైవేపై చేరి దుర్గంధభరితంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా పలుచోట్ల గుంతలు ప్రమాదకరం గా మారాయి. ఈ పనులు అభివృద్ధి చేసిన అనంతరం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖకు అథారిటీ అధికారులు అప్పగిస్తారు. భవిష్యత్‌లో ఈ రోడ్డు నిర్వహణ బాధ్యతలు ఆర్‌అండ్‌బి చేపట్టాల్సి ఉంటుంది. రోడ్డు మధ్యలో వేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ మాత్రం రాత్రిపూట మిరి మిట్లుగొలిపే వెలుతురులో పట్టణం సుందరంగా కనిపిస్తోంది. ఈ పనులలో పాలపై సమగ్ర విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ నేతలు ఎం.రమేష్, ఎం.రాకేష్, జడ్పీటీసీ ధారాసింగ్ డిమాండ్ చేస్తున్నారు.

శరత్ చంద్ర
ఇంజనీరు, నేషనల్ హైవే అథారిటీస్

డ్రైన్ల పనులు త్వరలో పూర్తి చేస్తాం. కొన్ని చోట్ల 48 అడుగులే విస్తరించిన విషయం వాస్తవమే. అయితే, గృహవినియోగదారులు బోర్లు పాడు కాకుండా ఈ విధంగా వ్యవహరించాం. ఈ వ్యవహారంలో ఎలాంటి అపోహలు పడవద్దు.

రాష్ట్రంలో వైద్య సేవలతో ప్రభుత్వ దవాఖానాలు ఫుల్

-సర్కారు దవాఖానాలు ఉండగా నేడు బోను బిడ్డో ప్రైవేట్ దవాఖానాకు అనే రోజులు వచ్చాయి
-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి
-మేడ్చల్‌లో వైద్య ఆరోగ్య దినోత్సవం

**మేడ్చల్, జూన్ 14. ప్రభాతవార్త ఃఃః

దివ్యాంగులను ఆదరించాల్సిన బాధ్యత మన అందరిది

-సర్పంచ్ కావేరి

అవుశాపూర్‌లో దివ్యాంగులకు బస్‌పాస్‌లను అందజేస్తున్న సర్పంచ్ వై. కావేరి

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 14, ప్రభాతవార్త: దివ్యాంగులను ఆదరించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సర్పంచ్ వై. కావేరి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో బుధవారం దివ్యాంగులకు ఆర్టీసీ బస్‌పాస్‌లను రెన్యూవల్ చేయించి పంపిణీ చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దివ్యాంగులకు తాము అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకుడు ఏనుగు మశ్చేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

-పాల్గొన్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న ఎచ్ఎం

**బొంరాస్‌పేట్, జూన్14, ప్రభాతవార్త ఃఃః

సన్నబువ్వ తినుండ్రి...సక్కగా సదువుండ్రి

-సామూహిక అక్షరాభ్యాసంలో సర్పంచ్ వెంకట్ రెడ్డి

నందిగామ ప్రాథమికోన్నత పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

నందిగామ జూన్ 14,ప్రభాతవార్త :

సన్నబువ్వతిని...సక్కగా సదువాలని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి చిన్నారి బాలబాలికలకు సూచనలిచ్చారు. బుధవారం నందిగామ మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పలక బలపం ఇచ్చి సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొనసాగుతున్న మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రత్నయ్య గౌడ్, హైస్కూల్ హెడ్ మాస్టర్ ఎ.విధీనిష్, విద్యాకమిటీ చైర్మన్లు కోర్న నర్సింలు, జాంగారి రాములు ,డైరెక్టర్ రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిటి రోడ్డుకై పాదయాత్ర

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్ రెడ్డి

తలకొండపల్లి జూన్14,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల కేంద్రంలోని వెంకటపూర్ తండా క్రాస్ రోడ్డులో మండల కేంద్రంలోని వెంకటపూర్ తండా క్రాస్ రోడ్డులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి నిర్మిస్తున్నటువంటి ముఖద్వారం నుంచి పడకల్ గ్రామపంచాయతీ వరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నూతనంగా రోడ్డు వేయడానికి నిధులు మంజూరైనా అధికార పార్టీ ఎమ్మెల్యే పలుమార్లు పూజ కార్యక్రమాలు నిర్వహించి గాలికి వదలేయడం వల్లన ప్రజలు తీవ్ర ఇబ్బందులకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర చేయడం జరిగిందని మద్దతుగా పడకల్ ఎంపిటిసి రమేష్, బిఎస్పీ నాయకులు బండగళ్ల చందు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సహాయం

తలకొండపల్లి జూన్15,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన దోరుబాయి శాంతమ్మ మరణించారు. ఈ విషయం యువ నాయకుడు బోదాసు నరసింహ ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఉప్పల ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి 3వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎన్నం మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, జానయ్య, నాగేష్, యువ నాయకుడు బోదాసు నరసింహ ,కాకి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విత్తన షాపుల తనిఖీ

తలకొండపల్లి జూన్14,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని అంతారం గ్రామ పరిధిలోని విత్తన క్రిమిసంహారక షాపులను వ్యవసాయ అధికారులు తనిఖీ చేశారు. విత్తన నిల్వలు మరియు వాటి అమ్మకాల వివరాలు స్టాక్ రిజిస్టర్ ఇన్వాయిస్ బిల్ బుక్కులను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....డీలర్లు అందరూ ఎంఆర్పి ధరలకు మాత్రమే విత్తనాలను విక్రయించాలని రైతులకు తప్పనిసరిగా రసీదులను ఇవ్వాలని నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి

షాబాద్, జూన్ 14, ప్రభాతవార్త :

క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. షాబాద్ ప్రీమియర్ లీగ్ 2 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా బుధవారం పీఆర్ఆర్ మినీస్టేడియంలో ఆర్సీబీ మరియు కేకేఆర్‌లకు మ్యాచ్ జరగగా అందులో అత్యధిక పరుగులు సాధించిన ఆర్సీబీ టీంకు చెందిన రవి 28 బంతుల్లో 58 పరుగులు సాధించినందుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మారుమూల గ్రామాల్లోని యువత క్రీడల్లో రాణించేందుకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. గ్రామీణ యువకులు క్రీడల్లో రాణించి మండలానికి మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. క్రీడాకారులకు మావంతు సహయసహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీ గుండాల ఆశోక్, నాయకులు తమ్మలి రవీందర్, కృష్ణారెడ్డి, శివ, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

పాఠశాల విద్యార్థులకు అక్షర దీవెన

కొత్తూర్, జూన్ 14, ప్రభాతవార్త :

బడిబాట కార్యక్రమంను పురస్కరించుకుని బుధవారం కొత్తూర్ మండలంలోని కొడిచెర్లతండా, ఖాజీగూడ, కొడిచెర్లలోని ప్రాథమిక పాఠశాలలు చిన్నారి విద్యార్థులకు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో సామూహిక అక్షరభ్యాసం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తూర్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి పాల్గొని పెంజర్ల జీహెచ్ఎం జగదీశ్‌రెడ్డి, కొడిచెర్లతాండ సర్పంచ్ సంతోష్ నాయక్‌లతో కలిసి పిల్లలచేత అక్షరాలు దిద్దించారు. అనంతరం రవీంద ర్‌రెడ్డి మాట్లాడుతూ.... అక్షరాభ్యాసం వల్ల పిల్లలు జ్ఞానతత్వంలో విద్యా వంతులై, సంస్కారవంతులై దీప్యమానమైన కీర్తి ప్రతిష్టలు గడించాలని కోరుకున్నారు. ఆ ఈశ్వరుని, సరస్వతిమాత ఆశీస్సులు పిల్లలకు విద్యా జ్ఞానం కలగాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో నరేందర్, మల్లారెడ్డి, జనార్దన్, సురేష్, రఘు, పెంజర్ల హెచ్ఎం జగదీశ్వర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, కరుణ, ఉపాధ్యాయులు కృష్ణ, శ్రీలత, యశోద, వాసవి, ఎస్ఎంసీ చైర్మెన్ సూర్య, వార్డు సభ్యులు బిచ్యా నాయక్, దాస్, తావుర్యా, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులతో అక్షర భ్యాసం చేయిస్తున్న నాయకులు

వైభవోపేతంగా గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపన

-ఆధ్యాత్మిక వాతావరణంలో వెంకమ్మగూడ

-వేడుకల్లో పాల్గొన్న రాజకీయ ప్రముఖులు,అధికారులు

నందిగామ జూన్14,ప్రభాతవార్త :

నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామంలో బుధవారం గ్రామదేవతలు మైసమ్మ, పోచమ్మ దేవతాల విగ్రహా ప్రతిష్ఠ వేడుకలు కనుల పండవగా, వైభవోపేతంగా కోనసాగింది. వెంకమ్మగూడ సర్పంచ్ బుయ్యనీ రజనీత వీరేందర్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గోర్లపల్లి అశోక్, గ్రామస్థుల సహకారంతో జరిగిన ఈ వేడుకలకు చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరై అమ్మోరు తల్లులను కోలిచారు. అమ్మోరు తల్లుల దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో, సిరిసంపదలతో తులాతూగేలా ఆశీర్వదించమని వేడుకున్నారు. ఈ సందర్భంగా వేడుకలకు వచ్చిన భక్తజనులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించఆరు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్, ఎంపిపి ఎం. ప్రియాంక మాజీ ఎంపిపి ఎం. శివశంకర్ గౌడ్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మాజీ జడ్పివైస్ చైర్మన్ ఎన్. నవీన్ రెడ్డి, కేశంపేట ఎంపిపి వై. రవిందర్ యాదవ్, డిసిసిబి డైరెక్టర్ కంకంటి మంజూలారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ,మాజీ చెగూరు సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్, ఎంపిడివో బాల్ రెడ్డి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు

వెంకమ్మగూడలో జరిగిన గ్రామదేవతాల విగ్రహప్రతిష్టాపన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, తదితరులు

జిల్లెల వెంకట్ రెడ్డి, సర్పంచ్‌లు గొవిందు అశోక్, స్వామి, మామిళ్ల సంతోష, బండి నీలమ్మ రాజు, ఎనుగొండ రమేష్ గౌడ్, ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు, ఉప సర్పంచ్ మధుగౌడ్, బుయ్యనీ శ్రీనివాస్ గౌడ్, పసుల బుచ్చయ్య, వడ్డే శ్రీను, సాలయ్య, మల్లేష్, సీతారాం, బొమ్మగళ్ల నర్సింహ్మా ,శ్రీను, బుగ్గ శ్రావణ్, వెంకమ్మగూడ వార్డు సభ్యులు ,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ధ్యేయం

-వైద్య ఆరోగ్యంలో తెలంగాణ నెంబర్ వన్

-ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, జూన్ 14, ప్రభాతవార్త:

దేశంలో ఏక్కడ లేని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తు ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి కేసిఆర్ ధ్యేయమని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండలం పరిధిలోని కళ్ళెం జంగారెడ్డి గార్డెన్స్‌లో బుదవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన వైద్య ఆరోగ్య దినోత్సవంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలకు సరైన వైద్యం అందించడానికి ప్రభుత్వ ఆసుపత్రులను ఏలాంటి అభివృద్ధి చేయలేదు. పోరాడి సాదించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వ ఆసుపత్రులను అనేక వసతులు కల్పించి అభివృద్ధి చేశారన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సుమారు రూ.5కోట్లతో నూతన ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. యాచారం పిహెచ్‌సిపి సిహెచ్‌సిగా మార్చి సుమారు రూ.2 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అదేవిదంగా గర్భిణీలకు న్యూట్రీషన్ కిట్లను అందజేశారు. ప్రజలకు వైద్యులు చేస్తున్న సేవలు మరువలేనివని కోనియాడారు. కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటాచారి,

ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన వైద్యారోగ్య దినోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, డిప్యూటి డిఎంహెచ్ఓ డా॥దరణికుమార్, ఎంపిపి కృపేష్, జెడ్పిటిసి జంగమ్మ, వివిధ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నందివనపర్తిలో రూ. 3 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

యాచారం, జూన్ 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని నందివనపర్తి గ్రామం అభివృద్ధిలో ముందంజలో ఉందని చెప్పడానికి గురువారం జరగనున్న పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలే నిదర్శనంగా చెప్పవచ్చని పలువురు భావిస్తున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనే నందివనపర్తి అతి పెద్ద గ్రామపంచాయితీగా ఉన్నట్లు చరిత్ర చెబుతుంది. శాంతిభద్రత విషయంలోనూ, ఆధ్యాత్మిక చింతనలో సమన్వయంతో పనిచేస్తారని నందివనపర్తి గ్రామం పేరుప్రఖ్యాతలు గాంచింది. ఉత్సవాలు, సమస్యలు, విపత్తుల వంటి విషయాల్లో ప్రజలంతా ఏకతాటిపై ఉంటూ గ్రామాభివృద్ధికి పార్టీలకతీతంగా కృషి చేస్తుంటారు. గ్రామంలోని ప్రధాన రోడ్డు అయిన నందీశ్వరాలయం నుండి కుక్క నంది వరకు గల రోడ్డు టిఎస్ఐఐసి నిధుల ద్వారా మంజూరైన రూ. 2 కోట్లతో 33 ఫీట్ల విస్తీర్ణంలో పక్కా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆర్అండ్‌బి అధికారులు డీఈ వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. నూతనంగా నిర్మించబడిన గ్రంధాలయ భవనం, ప్రహరీగోడ, ఎస్సీ కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్లు, భూగర్భ మురుగు కాలువలు, స్మశానవాటికలు తదితర అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించనున్నట్లు సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఎంపిపి కొప్పు సుకన్య భాష, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, సర్పంచ్, ఎంపిటి సి రజిత రాజునాయక్, ఉపసర్పంచ్ మూడేడ్ల గోవర్ధన్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులంతా కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

పెద్దురు గ్రామంలో బిజెపి నిరసన దీక్ష

తలకొండపల్లి జూన్15,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల కేంద్రంలోని పెద్దుర్ గ్రామంలో గ్రామ బిజెపి శాఖ నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ....వెంకటాపూర్ క్రాస్ రోడ్డు నుంచి పడకల్ గ్రామం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని దీక్ష చేపట్టడం జరిగిందని రోడ్డు నిర్మాణం చేపట్టని యెడల ఉద్యమని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనకి బిజెవైఎం మండల శాఖ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షుడు ఈసరి శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి ఈసరి బాలకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు పుట్ట నాగరాజు, 13వార్డు బూత్ కమిటీ అధ్యక్షుడు పులిజాల కృష్ణ, వెంకటేష్, 14వ. బూత్ అధ్యక్షుడు బర్ల శ్రీశైలం, శివ, సాయిరాం, గణేష్, పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి : ఎమ్మెల్యే

కొత్తూర్, జూన్ 14, ప్రభాతవార్త :

వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించినప్పుడే గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. కొత్తూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ అన్న లక్ష్మయ్యయాదవ్ కుమార్ నవీన్‌యాదవ్ ఏర్పాటు చేసిన మణికంఠ ఇన్సూరెన్స్ సర్వీసెస్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, సతీష్ నాయర్ గురుస్వామి, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇన్సూరెన్స్ అనేది చాలా ముఖ్యమన్నారు. అలాంటి ఇన్సూరెన్స్‌ను తీసుకోవడం శ్రమతో కూడుకున్న విషయమన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్‌తో పాటు కంపెనీలు, వాహనాలు, ప్రాపర్టీ, గూడ్స్, మెరైన్‌లకు ఇన్సూరెన్స్ చేయిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవీందర్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు జనార్దన్‌చారి, ఆంజనేయులు గౌడ్, శ్రావణ్‌యాదవ్, రవినాయక్, రాఘవేందర్‌యాదవ్, చైర్‌పర్సన్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

స్వరాష్ట్రంలో ప్రభుత్వ వైద్యరంగానికి కొత్తరూపం

మాట్లాడుతున్న జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి

కొత్తూర్, జూన్ 14, ప్రభాతవార్త :

సమైక్య రాష్ట్రంలో ప్రజారోగ్యం అంటే గాలిలో దీపం స్వరాష్ట్రంలో ప్రభుత్వ వైద్యరంగానికి కొత్త రూపం అని కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి తెలిపారు. షాద్‌నగర్‌లోని ఈడెన్ ప్లాజాలో బుధవారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగిన తెలంగాణ వైద్యఆరోగ్య దినోత్సవం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి మాట్లాడుతూ.... నాడు సర్కార్ దవాఖానా అంటే దైన్యం... నేడు ప్రభుత్వ ఆసుపత్రి కెళితే ఒక ధైర్యం....కేసీఆర్ కిట్ల నుంచి న్యూట్రిషన్ కిట్ల దాకా.... దయాలసిస్ సెంటర్ల నుంచి.... దయాగ్నోస్టిక్ కేంద్రాల వరకు ప్రతి ఆలోచన ప్రతిషాత్మకమని, ప్రతి నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. వైద్యాఆరోగ్య రంగంలో తెలంగాణ ప్రస్థానం దేశంలోనే ఒక సరికొత్త అధ్యాయం అని వివరించారు.

బడిబాటలో అక్షరాభ్యాస కార్యక్రమం

బడిబాటలో అక్షరాభ్యాస కార్యక్రమ దృశ్యం

యాచారం, జూన్ 14 ప్రభాతవార్త

యాచారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థుల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి కొప్పు సుకన్య భాష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న విద్య, సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి రమేష్, పాఠశాల చైర్మన్ ఏనుక గీత రవి, ప్రధానోపాధ్యాయులు రాజేందర్, స్వరూపారాణి, అంజమ్మ, లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం

మొయినాబాద్, జూన్ 14 ప్రభాతవార్త:

ఆమ్దాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో బాకారం 11కెవి ఫీడర్‌లో చెట్టు కొమ్మలు తొలగిస్తున్న కారణంగా ఈ నెల 15 గురువారం పలు చోట్ల విద్యుత్ సరఫరాకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని మొయినాబాద్ ఆపరేషన్స్ ఏఈ బానోత్ అము ఒక ప్రకటనలో తెలిపారు. బాకారం ఫీడర్ పరిధిలో బాకారం గ్రామం, బాకారం ఫీడర్‌లోని అన్ని ఫాంహౌస్‌లకు విద్యుత్ సరఫరా ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, ప్రజలంతా సహకరించాలని కోరారు.

నిర్మాణ రంగంలో జాగ్రత్తలు తీసుకోవాలి

కాంట్రాక్టర్లు, డీలర్‌లు, భవన నిర్మాణ కార్మికులతో ఏసిసి సిమెంటు కంపెనీ బృందం నిర్వహించిన సమావేశంలో ఏసిసి సిమెంటు జిల్లా డిజిఎం దేవినేని నర్సిహ్మ

మొయినాబాద్, జూన్ 14 ప్రభాతవార్త:

కాంట్రాక్టర్లు భవన నిర్మాణ సమయంలో సాంకేతికంగా తగిన జాగ్రత్తలు తీసుకుని పనులు సాగించాలని ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఏసిసి సిమెంట్ కంపెనీ డిజిఎం దేవినేని నర్సిహ్మ కాంట్రాక్టర్లకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన కాంట్రాక్టర్లు, డీలర్‌లు, భవన నిర్మాణ కార్మికులతో ఏసిసి సిమెంటు కంపెనీ బృందం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిహ్మా పాల్గొని వారికి సిమెంట్ వినియోగం, సాంకేతికంగా ఉపయోగించడంపై అవగాహన కల్పించారు. ఏసిసి సిమెంటు సమాజంలో వినియోగదారుల మన్ననలు పొందుతోందని తెలిపారు. కంపెనీ వారు తెలిపే సాంకేతికపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని బిల్డర్లు, డీలర్లు, వ్యాపార వేత్తలు, భవన నిర్మాణ కార్మికులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సమాజంలో రాణిస్తుండడం ఏసిసి సిమెంటు కంపెనీ నిబద్ధత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ హెడ్ అరుణ్‌కుమార్, టెక్నికల్ ఇంజినీరు వేదం హేమంత్, ఇర్ఫాన్, ప్రముఖ డీలర్ తస్వర్ అలీ ఖాన్, రియజత్ అలీ, పలువురు సిమెంటు డీలర్లు పాల్గొన్నారు.

కల్లు కేంద్రాల్లో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

యాచారం, జూన్ 14 ప్రభాతవార్త

యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇబ్రహీంపట్నం ఎక్సైజ్ అధికారులు బుధవారం కల్తీ మద్యం, గుడుంబా తయారీ కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా యాచారం మండల కేంద్రంలో ఉన్న కల్లు కాంపౌండ్‌లో కల్లును సేకరించి వాటిలో ఉన్న నాణ్యత తదితర అంశాలపై పరీక్షా కేంద్రానికి నమూనాలను టెస్టులకు పంపించినట్లు తెలిపారు.

కల్లును తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

సంవత్సరంలోపు కళాశాల ఏర్పాటు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

కొత్తూర్, జూన్ 14, ప్రభాతవార్త :

కొత్తూర్ మండల కేంద్రంలో బుధవారం ఏబీవీపీ మండల కన్వీనర్ నరేష్‌చారి ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో శంషాబాద్, వీరపట్నం విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... స్వతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు గడుస్తున్నప్పటికి కొత్తూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఈవిద్యాసంవత్సరంలోపు కొత్తూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటీఐ కళాశాలను ఏర్పాటు చయకపోతే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం ఏబీవీపీ మండల కన్వీనర్ నరేష్‌చారి మాట్లాడుతూ.... తెలంగాణ వచ్చి దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్నప్పటికి పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన కొత్తూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాలలో ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని, ఈ సంవత్సరంలోపు అయిన కళాశాలను మంజూరు చేయకపోతే ఈ పోరాటాన్ని రాష్ట్రస్థాయిలో తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు శివకుమార్‌చారి, మండల సెక్రటరీ శ్రీకాంత్, పాఠశాల ఇంచార్జీ హర్షవర్ధన్‌యాదవ్, తేజ, విష్ణు, అలోక్, సోహిత్, నీలకంఠం, నాని తదితరులు ఉన్నారు.

నేత్రదానం పట్ల అవగాహన కల్పించాలి

-కౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణ

కంటి పరీక్షలను పొందుతున్న కౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణ

ఆమనగల్లు, జూన్14, ప్రభాతవార్త:

నేత్రదానం పట్ల సమాజంలో నెలకొన్న అపోహాలను పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమనగల్లు మున్సిపాలిటీ కౌన్సిలర్, మండల బిజేపి నేత తల్లోజు విజయ్‌కృష్ణ అన్నారు. నేత్రదానం అంధుల జీవితాలలో వెలుగులు నింపవచ్చని, నేత్రదానం పట్ల ప్రజలు అవగాహన పెంపొందించుకోవడం ఎంతైన అవసరమని ఆయన వెళ్ళడించారు. బుధవారం 7వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యతో కలిసి స్థానిక ప్రభుత్వ వైద్య సిబ్బంది సమక్షంలో విజయ్‌కృష్ణ ప్రారంభించారు. అనంతరం కాలనీకి చెందిన పలువురులు శిబిరానికి హాజరై నేత్రాలను పరీక్షించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు పంపిణి చేశారు. ఈసంధర్భంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణ కోరారు. ప్రజలు ఎక్కడ ఇబ్బంది పడకుండా పరీక్షలను నిర్వహించాలని ఆయన సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పారిశుద్, కంటి వెలుగు ఆఫీసర్ విజయలక్ష్మి, నవీన్, సూపర్‌వైజర్ తిరుపతిరెడ్డి, కమీషనర్ శ్యాంసు

రాష్ట్ర ఏర్పడ్డాక వైద్యశాఖలో ఎన్నో సంస్కరణలు

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం వైద్య,ఆరోగ్య దినోత్సవాన్ని పరిగి నియోజకవర్గంలోని కొప్పుల శారద ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యుల రంజిత్ రెడ్డి,పరిగి ఎమ్మెల్యే కోప్పుల మహేష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్,జిల్లా వైద్య అధికారి పాల్వాన్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి,నియోజకవర్గ ప్రత్యేక అధికారి తరుణ్ కుమార్‌లు ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎంపి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వైద్య శాఖలో ఎన్నో సంస్కరణలు చేపట్టి ప్రజలకు మంచి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.నిజాం తర్వాత ఏ ప్రభుత్వాలు కూడా ఒక్క ఆసుపత్రిని కూడా కట్టలేదని కెసిఆర్ ప్రభుత్వం ఎన్నో ఆసుపత్రులు కట్టించడం జరిగిందని అన్నారు.గతంలో వైద్య రంగానికి 5వేల కోట్ల నిధులను కేటాయించే వారని,ప్రస్తుతం 12వేల కోట్ల నిధులు కేటాయించడం జరుగుతుందని కొనియాడారు.ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ....పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.జనాభా ప్రతిపాదికన అవసరం మేరకు కొత్త ఆసుపత్రులను ఏర్పాటు చేయడం జరుగుతందని ఇందులో భాగంగా పరిగిలో 50 పడకల ఆసుపత్రిని నిర్మించి అన్ని రకాల వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో వైదనయ సేవలు అందిస్తుందని అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ....ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యం లేకుంటే ఏమి చేయలేమని,ఇలాంటి ఆరోగ్యాన్ని పరిరక్షించే వాడే వైద్యుడు అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శాఖను గ్రామస్థాయి నుండి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వరకు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యానికి కృషి చేసిందన్నారు. అంతకు ముందు దోమ మండల కేంద్రంలో మహిళల ఆరోగ్య సంరక్షణకు ఆరోగ్య మహిళ ఓపి విభాగాన్ని పరిగి మండల కేంద్రంలోని ఎర్రగడ్డ పల్లిలో బస్తీలో దవఖానను ఎంపి రంజిత్ రెడ్డి,ఎమ్మెల్యే మహేష్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యశాఖలో ఉత్తమ సేవలు అందించిన వైద్య సిబ్బందికి ఘనంగా సన్మానించారు. ఆశావర్కర్లు ,ఏఎన్ఎంలకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు పరిగి నియోజకవర్గం ఎంపిపిలు,జడ్పిటిసిలు,వైద్యశాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ ప్రభుత్వం... దేశానికే దిక్సూచి

-బిటి రోడ్డు పనులకు రూ.73 లక్షలతో శంకుసాపన
-శ్మశాన వాటికకు 1 కోటి రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
-మున్సిపల్ అభివృద్ధి కోట్ల రూపాయలు మంజూరు
- దమ్మాయిగూడలో మంత్రి మల్లారెడ్డి

దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

కీసర,జూన్14,ప్రభాతవార్తః కేసీఆర్ ప్రభుత్వం దేశానికే దిక్సూచిలా మాఇరందని,ఇలాంటి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మాల్లరెడ్డి తెలిపారు.బుదవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో నాసిన్ చెరువు నుండి వికాస్‌నగర్ పార్కు వరకు 73 లక్షల రూపాయలతో చేపట్టనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన,మున్సిపాలిటీకి చెందిన హరిదాస్‌పల్లిలో కేటాయించిన స్మశాన వాటిక అభివృద్ధి పనుల కొరకు సుమారు 1 కోటి రూపాయలతో శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం కేసీఆర్ చల్లగా ఉండి రాష్ట్ర ప్రజలకు మరిన్ని పథకాలు తీసుకువచ్చి వారికి సంక్షేమం అందిచాలన్నారు.ఇప్పటికే అభివృద్ధి,సంక్షేమం జోడెద్ల మాదిరిగా పరిగెత్తిస్తున్నారని తెలిపారు.మున్సిపాలిటీలో సమస్యలను తీర్చడానికి కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు.అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రంను దేశంలో అన్ని రంగాల్లో ముందుంచారని ఇది మన అదృష్టమన్నారు.రాష్ట్ర పాలన,అభివద్ధి కొత్త పుంతలు తొక్కాలని మంత్రి ఆశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్,వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి,కమీషనర్ స్వామి, కౌన్సిలర్లు నాగాయపల్లి సుజాత శ్రీనివాస్,కొత్త హేమలత శ్రీనివాస్‌గౌడ్,కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్,మాదిరెడ్డి పావనిరెడ్డి,సంపనబోలు స్వప్న హరిగౌడ్, గురువెల్లి వెంకటరమణ,పాండాల అనురాధ యదిగిరిగౌడ్,వసుపతి రమేష్ గౌడ్,రామారం శ్రీహరిగౌడ్,కో ఆప్షన్ సభ్యులు వహిదాబేగం,వడియాల రజిని,షేక్ షాదుల్లా,పట్టణ ప్రధాన కార్యదర్శి సంపనబోలు హరిగౌడ్, నాయకులు మోర నరహరిరెడ్డి,మహ్మద్ ఖాజామియా,సాయిగౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుంది

-కార్యకర్తలకు భరోసా ఇచ్చిన వీర్లపల్లి శంకర్

నందిగామలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

నందిగామ జూన్14,ప్రభాతవార్త : యువతపైనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని,రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి,ఉద్యోగ రంగాలలో పెద్దపీట వేసి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని రాబోయే రోజులో కాంగ్రెస్ పార్టికి పూర్వవైభవం రావడం ఖాయమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు.తెలంగాణలో యువశక్తిని మేల్కొలిపే దిశగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటిషన్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వీర్లపల్లి మాట్లాడుతూ...ఇటీవలే హైదరాబాద్ వచ్చిన ప్రియాంక గాంధీ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ ప్రకటించిందన్నారు.తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన యువతి,యువకులను ఉద్యమ వీరులుగా గుర్తించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించేందుకు శ్రీకారం చుడూతుందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేయాలని ఊరూర కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తయారు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ,సింగిల్ విండో డైరెక్టర్ కుందారం వెంకట్‌రెడ్డి, నాయకులు పిట్టెల రాములు,సూక్యా నాయక్,బోమ్మగల్ల నర్సింహ్మ,బి.కృష్ణా రెడ్డి,చాకలి నర్సింహ్మ, బి.జంగయ్యగౌడ్, టి.జంగయ్య,జె.మనోజ్ రెడ్డి,నవీన్,సాయి, శ్రీశైలం,మల్లేష్, ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కంఠం భూములకు సరిహద్దులు ఏర్పాటు చేయాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

శంషాబాద్ జూన్14,ప్రభాతవార్త : చౌదర్‌గూడ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములు సీలింగ్ భూములు గ్రామ కంఠం భూములు సరిహద్దురాలను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు శంషాబాద్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి మెమోరాండం అందజేశారు.బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో గ్రామపంచాయతీ సభ్యులు మామిళ్ల మల్లేష్ యాదవ్,మల్చలం మోహన్ రావు,గోపాల్,మల్చలం మహేష్, పవన్ బుక్క రమేష్,విజయ్ మునగాల శ్రీశైలం తదితరులు ఫిర్యాదు చేశారు.గ్రామంలోని విలువైన భూములు కబ్జాకు గురైతున్నాయని వాటిని కాపాడాలని తహసీల్దారును కోరారు. గ్రామ కంఠం భూమిలో గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిర్మాణాలు చేపడుతున్నారని బోరు బావులు కూడా తవ్వించారని ఫిర్యాదులు పేర్కొన్నారు.వెంటనే సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములకు సరిహద్దులు ఏర్పాటు చేసి వాటిని కాపాడాలని వారు కోరారు.దీనిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,వారికి హామీ ఇచ్చారు.

రోడ్డును ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలి

-ఆర్.బి నగర్ వాసులు విజ్ఞప్తి

శంషాబాద్ జూన్14,ప్రభాతవార్త : ఆర్‌బి నగర్ కాలనీలోని 33 ఫీట్ల రోడ్డును ఆక్రమించి చేపడుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని కాలనీవాసులు మున్సిపల్ అధికారులను కోరారు.కాలనీకి చెందిన వీరేశం వెంకటేష్,అర్జున్ సింగ్ నరేందర్ చారి,అశోక్,పి.రాజు,పి.సత్యం ఆఫ్ సాయినాథ్ పల్లెముని శారద పల్లెమోని సురేందర్ తదితరులు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ భోగేశ్వరులను కలిసి ఫీర్యాదు చేశారు.33 అడుగుల రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం వలన రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని వారు ఫీర్యాదుల పేర్కొన్నారు.రోడ్డుపై గుంత తవ్వి లిప్ట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నారని దీనితో 33 ఫీట్ల రోడ్డు కాస్త 20 ఫీట్లకు కుదించకపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ప్రారంభ దశలోనే అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరారు.రోడ్డుపై అక్రమ నిర్మాణం చేపట్టడం వలన ఇప్పటికే అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని భవిష్యత్తులో మరిన్ని సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉన్నదని వారు వివరించారు.అధికారులు అక్రమ నిర్మాణాలను నిలిపివేసి స్థానికుల సమస్యను పరిష్కరించాలని కోరారు.

మున్సిపల్ అధికారులకు ఫీర్యాధు చేసిన స్థానిక నాయకులు



లిఫ్ట్ ఏర్పాటుకు గుంత తవ్విన దృశ్యం

అంగరంగవైభవంగా దేవతా విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం

-పాల్గొన్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి
-అధిక సంఖ్యలో భక్తుల హాజరు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి.

బొంరాస్‌పేట్,జూన్14,ప్రభాతవార్త ః బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామంలో బుధవారం నాడు అంగరంగవైభవంగా ధ్వజస్థాంభం,బొడ్రాయి,దేవతా విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు.ప్రతిష్టాపన కార్యక్రమంకు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ సోమవారం నుండి బుధవారం వరకు ఆంజనేయస్వామీ ధ్వజస్థాంభం,విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరిగిందని పంతులు జ్యోషి సత్యనారయణ రావు,నిర్వహకులు, గ్రామప్రజలు,పెద్దలు తెలిపారు.ఈ ఉత్సవాల్లో మొదటి రోజు సోమవారం నాడు ఉదయం మహగణపతిపూజతో ప్రారంభమై,నవగ్రహ హోమములు,ప్రతి ఇంటి నుండి బిందెలతో నీళ్లు తీసుకువచ్చి జలాదివాసము మంద్రపుష్పం మంగళ నిరాజనం నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు.రెండవ రోజు మంగళవారం ఉదయం సుప్రభాతం వేద పారాయణం,ఆలయ ప్రవేశం మూర్తులకు పంచామృత స్నానము,సార్వతోభద్ర మండప సహితసర్వదేవత వాహనము,మంత్రపుష్పం నిర్వహించడం జరిగిందని తెలిపారు.విగ్రహలకు ధ్యానధివాసం,పుష్పఫల ధనాధివాసములు, మంత్రపుష్పం,మంగళహరతులు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని అన్నారు.మూడవ రోజు బుధవారం నాడు ఉదయం సుప్రభాతం వేదపారాయణం,ఆలయప్రవేశం,పీఠపూజలు,యంత్ర,ధ్వజస్థాంభం,నవగ్రహాలు,నాగులు,బొడ్రాయి విగ్రహాల స్థాపనలు నిర్వహించడం జరిగిందన్నారు.అనంతరం ప్రాణప్రతిష్ట కళ్యా న్యాస హవనము,పూర్ణహుతి,మంత్రపుష్పం,తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి పార్వతమ్మ, హేమీబాయి, కోట్ల యాదగిరి,మహేందర్‌రెడ్డి,విష్ణువర్ధన్‌రెడ్డి,కోట్ల మహిపాల్,మధుసుధన్‌యాదవ్, వెంకట్ రాములుగౌడ్,అంజిల్‌రెడ్డి,గ్రామప్రజలు,పెద్దలు,మహిళాలు,యువకులు,పాల్గొన్నారు.

ప్రజాసేవకై నిరంతరం పనిచేస్తాం

- ప్రతి గ్రామానికి ట్రస్ట్ సేవలు
- ఎన్ఎస్‌పి ట్రస్ట్ చైర్మన్ శ్రీవాణి

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఎస్‌పి ట్రస్ట్ చైర్మన్ శ్రీవాణి

తాండూరు, జూన్ 14, ప్రభాతవార్త : తాండూరు ప్రజల సేవకై నిరంతరం పనిచేస్తామని శుభప్రద్ పటేల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీవాణి పటేల్ అన్నారు. ప్రతి గ్రామానికి ట్రస్ట్ సేవలు విస్తరించి ప్రజా సమస్యలను పరిష్కరించేందకు కృషి చేస్తామని తెలిపారు. బుధవారం తాండూరు పట్టణంలోని శివాజీచౌక్ మల్‌రెడ్డిపల్లి రోడ్డు మార్గంలో శుభప్రద్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయానికి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత కొంత కాలంగా శుభప్రద్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ట్రస్ట్ సేవలకు తాండూరు వ్యాప్తంగా మంచి స్పందన లభిస్తుందని అన్నారు. ప్రజలకు మరింత చేరువగా ఉండేందకు తాండూరు పట్టణంలో ట్రస్ట్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రజా సేవకై నిరంతరం ట్రస్ట్ పనిచేస్తుందని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ట్రస్ట్ సేవలు, కార్యక్రమాలు విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలలో కష్టాలలో ఉన్న నిరుపేదలను ఆదుకుంటామని, వారికి తమ వంతు సహకారం అందజేస్తామని చెప్పారు. నిరుపేద విద్యార్థుల చదువుకు అండగా ఉంటామని భరోసా చెప్పారు. విద్యార్థులను, యువకులను ప్రోత్సహించడంతో పాటు ప్రజలను చైతన్య పరిచేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ట్రస్ట్‌కు సహకరాం అందిస్తున్న సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు ట్రస్ట్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. శుభప్రద్ పటేల్ గత 20సంవత్సరాలుగా ప్రజా జీవితంలో కొనసాగుతున్నారని.. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. వికారాబాద్ జిల్లా ఏర్పాటులో శుభప్రద్ పాత్ర మరువలేనిదని చెప్పారు. తాండూరు ప్రాంత అభివృద్ధికి ఆయన ఆహర్నిషలు కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే ట్రస్ట్ ను కొనసాగిస్తామని చెప్పారు. ఇందులో ప్రజలు, యువకులు, విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి భాను ప్రసాద్, కోశాధికారి హరీష్, సభ్యులు కుర్వ బాలు, చెన్నారం చారీ, చందు, శ్రీశైలం, విజయ్, ప్రశాంత్, జావీద్, నరేష్ గౌడ్, రాముగౌడ్, వెంకట్రాములు, వాజీద్, మొయిజ్, ప్రశాంత్, జగదీశ్వర్, నర్సిములు, వెంకటరెడ్డి, రాంరెడ్డి, సాయి, గణేష్, అఖీఫ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయాలకు దగ్గరలో ఉన్న కుక్కల షెడ్డును తొలగించాలి

విద్యాలయాలకు సమీపంలో కుక్కల షెడ్డు

కందుకూరు, జూన్ 14, ప్రభాతవార్త: కొత్తగూడ గ్రామ పరిదిలో విధ్యాలయాలకు సమీపంలో ఏర్పాటు చేసిన కుక్కల షెడ్డును తొలగించాలని కోరుతు స్థానిక యువకులు పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ... జంతు ప్రేమికుల మంటు వివిధ ప్రాంతాలనుండి తెచ్చిన కుక్కలను విద్యాలయాలకు జనావాసాలకు సమీపంలో విద్యాలయాలకు దగ్గరలో షెడ్‌లను ఏర్పాటు పెంచడం వలన ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని ఏసమయంలో ఏలాంటి ప్రమాదం ముంచుకొస్తుందో తెలియకుండా ఉన్నదని తెలిపారు. విద్యాలయాలకు, జనావాసాలకు దగ్గరలో ఏర్పాటు చేసిన ఈ కుక్కల షెడ్డు వలన ఆ ప్రాంతం కుక్కల అరుపులతో గబ్బువాసనతో పరిస్థితులు దుర్భరంగా మారాయని ఈ పరిస్థితుల వలన సమీపంలో ఉన్న కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్తులు ఆందోళనకు గురవుతున్నారని ఈ విషయాన్ని అధికారులు గుర్తించి తగుచర్యలు తీసుకోవాలని ప్రజల, విద్యార్థుల ఆందోళన లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై స్తానిక సర్పంచ్ సాదమల్లారెడ్డి మాట్లాడుతూ... ఈ విశయంలో గతంలోనే అధికారులకు నివేదించడం జరిగిందన్నారు. ప్రజలు ఆ సౌకర్యం కల్పించే ఏ విషయమైనా సహించేది లేదన్నారు. గతంలోనే గ్రామ పంచాయతీ నుండి సదరు షెడ్డు నిర్వాహకునికి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే దానిపైన సదరు కుక్కల షెడ్డు నిర్వహకుడు జిల్లా అధికారుల వద్దకు వెళ్లి జంతుప్రేమికున్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని పిర్యాదు చేశారని దానితో అధికారులు పంచాయతీ వారికి శోకాజు ఇచ్చారని అయితే వాస్తవాలను గుర్తించని అధికారులు ఇలా చేశారన్నారు. జంతు ప్రేమికులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విద్యాలయాలకు జనావాసాలకు దగ్గరలో కుక్కల షెడ్డును ఏర్పాటు చేయడం వలన సమస్య వస్తుందని ఈ షెడ్డును జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేస్తే సమస్య ఉండదని ఇది ప్రజల అభిప్రాయంగా బావించి అధికారులు చొరవచూపాలని సర్పంచ్ మల్లారెడ్డి కోరారు.

న్యూట్రిషన్ కిట్లను అందించిన మంత్రి

మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 14, (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మీర్‌పేట్ కార్పొరేషన్ లోని జిల్లెలగూడ ఎస్‌వైఆర్ కన్వెన్షన్‌లో జరిగిన తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గర్భిణీ మహిళల్లో రక్తహీనత సమస్యను అధిగమింటానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన న్యూట్రిషన్ కిట్ల కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లాలో నూతనంగా ప్రారంభించి, మహిళలకు అందించారు. అదేవిధంగా ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆశ, ఏఎన్ ఎంలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్, జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితరెడ్డి, కలెక్టర్ హరీష్, మేయర్ దుర్గాప్రసాద్, డీప్యూటీ మేయర్ ఇబ్రహీంశేఖర్, ఆర్డీఓ సూరజ్‌కుమార్, జడ్పీటీసీ జంగారెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర రావు, తహసీల్దార్ జనార్ధన్, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : జడ్పిటిసి జంగారెడ్డి

కందుకూరు, జూన్ 14, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి సూచించారు. బుదవారం మండల పరిదిలోని పెద్దమ్మతాండా గ్రామ పంచాయతీలొ స్తానిక సర్పంచ్ సబావత్ సుమన్ నాయక్‌తో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కంటి సమస్యలు అతి సున్నితమైనవని ఈ సమస్యలను చాలా వరకు గుర్తించ లేక పోతారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యం పట్ల అవగాహన లేకపోవడం వలన సమస్యలు తీవ్రమయ్యే వరకు పట్టించుకునే పరిస్తితులు ఉండవన్నారు. ఈ విషయాలపైన కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం కంటి వెలుగు ఉచిత వైద్య శిభిరాలను గ్రామ గ్రామాన ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో కంటి సమస్యలు ఉన్నవారికి అవుసరమైతే కంటి అద్దాలు ఇస్తారని ఆపషన్‌లు అవసరమైతే అపరేషన్‌లు చేయించడం జరుగుతుందని ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఉచితంగా కలిపస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని కంటిసమస్యలనుండి విముక్తి పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో స్తానిక ఉపసర్పంచ్ వార్డు స భ్యులు తోపాటు బిఆర్ఎస్ నాయకులు పాండునాయక్, దీక్షిత్‌రెడ్డి, తాళ్ళ కార్తీక్, సంతోష్‌నాయక్, శ:కర్‌నాయక్, వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దమ్మతాండ జిపిలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన నాయకులు

పంచాయతీ కార్మికులు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి

గ్రామ పంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ చేస్తున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి

కీసర,జూన్14,ప్రభాతవార్తః గ్రామ పంచాయతీ కార్మికులు తమ ఆరోగ్యాలను జాగ్రత్తగా కాపాడుకోవలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి అన్నారు. బుదవారం తన నివాసంలో కార్మికులకు బట్టలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు లేకుండా గ్రామాలు పరిశుభ్రంగా ఉండవన్నారు.కార్మికులు మురికి కాలువలు పరిశుభ్రం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కార్మికులు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్య పరీక్షలు చేయించుకోలేని పరిస్థితి ఉండడంతో ఉచితంగా చేపట్టిన ఆరోగ్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

యువతకు స్ఫూర్తి యువ 24 ఫౌండేషన్

రక్తదానం నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

కొడంగల్,జూన్14,ప్రభాతవార్త ః ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది శీను రాథోడ్,వాణి ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని కొడంగల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో నిర్వహించారు.యువతకు స్ఫూర్తిగా యువ 24 ఫౌండేషన్ సభ్యులు అన్నారు.ప్రమాద సమయంలో,విపత్కర పరిస్థితిలో రక్తదానం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు.వ్యక్తి మరణించే స్థితి నుండి జీవించే స్థితిని కల్పించేదే రక్తదానం అన్నారు.ఆరోగ్యవంతులైన 18 నుండి 35 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలన్నారు.విద్య,వైద్యరంగాలలో సేవలు అందజేస్తున్న యువ ఫౌండేషన్‌లో చేరి సేవలు అందించాలనే లక్ష్యంగా ఉన్న యువతీ యువకులు ఫౌండేషన్‌లో చేరి సేవలు అందించవలసినదిగా సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో మేడికల్ ఆఫీసర్ వాణి,మంజూల,జ్యోతి,శ్రీనివాస్,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న తెలంగాణ సర్కార్..

-వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్,జూన్ 14, ప్రభాతవార్త: సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవల ు అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని తేజ కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్యారోగ్య శాఖ దినోత్స